www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# ఎస్ఐఆర్ గడువు పెంచారు.. ప్రతి ఒక్కరూ గమనించాలి

**మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలకు పరిటాల సునీత ఆదేశం**

**బుధవారం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని సూచన**

**అభివృద్ధి, ఎస్ఐఆర్ ప్రధానాంశాలుగా ఉండాలన్న సునీత**



**అనంతపురం,జూలై14.అక్షర టైమ్స్:–** ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహణ గడువు పెంచిన నేపథ్యంలో మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు ప్రత్యేకంగా ఆ అంశంపై దృష్టి సారించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బుధవారం రోజు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించాలని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు వారి మండల స్థాయిలో పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. యూనిట్, గ్రామం, పోలింగ్ బూత్ స్థాయిలో ఉన్న ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ పరంగా చేపట్టాల్సిన అంశాలపై చర్చించి అవసరమైన తీర్మానాలు చేయాలన్నారు. అక్కడ తీర్మానం చేసిన అంశాలను మై టీడీపీ యాప్ లో నమోదు చేయాలన్నారు. యాప్ లో అప్లోడ్ చేయకపోతే సమావేశం జరిగినట్లు పార్టీ పరిగణనలోకి తీసుకోదని స్పష్టం చేశారు. అభివృద్ధి అంశాలతో పాటు ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి ఈ సమావేశంలో చర్చించాలన్నారు. ఈనెల 14వ తేదికి గడువు ముగిసినప్పటికీ ఎన్నికల కమిషన్ రాష్ట్రంలో గడువు పెంచిందన్నారు. ఈనెల 24వరకు బీఎల్ఓలు ఎన్యూమరేషన్ ఫామ్ లు తీసుకుంటారన్నారు. ఇంకా ఎవరైనా ఎన్యూమరేషన్ ఫామ్ లు ఇవ్వకపోతే.. బీఎల్ఏలు వారి ఇళ్లకు వెళ్లి సేకరించాలన్నారు. దీనిని క్లస్టర్, మండల ఇన్ ఛార్జిలు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# హక్కుల కోసం ఉపాధ్యాయుల మహాగర్జన

**ఫ్యాప్టో ఆధ్వర్యంలో భారీ కలెక్టరేట్ పికెటింగ్ విజయవంతం**

**ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి**

**ప్రభుత్వానికి ఫ్యాప్టో హెచ్చరిక**

**అనంతపురం,జూలై14.అక్షర టైమ్స్:–** రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారీ ర్యాలీ, కలెక్టరేట్ పికెటింగ్ విజయవంతంగా జరిగింది. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు తరలివచ్చి ప్రభుత్వానికి తమ ఐక్య నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో అనంతపురం జిల్లా చైర్మన్ ఆర్. శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ బి.పురుషోత్తం, జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయడం, 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే నియమించడం, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించడం,




పెండింగ్ ఉన్న కరువు భత్య బకాయిలను విడుదల చేయడం, సరెండర్ లీవ్ బకాయిలను చెల్లించడం, ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయడం, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడం, అలాగే ఉపాధ్యాయుల పెండింగ్ సేవా సమస్యలను తక్షణమే పరిష్కరించడం వంటి ప్రధాన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి మలోలాకి వినతిపత్రం సమర్పించి, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి కొనసాగిస్తే రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు మరింత ఉధృతమైన ఉద్యమాలకు సిద్ధంగా ఉంటామని నాయకులు



స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఆర్. శ్రీనివాస్ నాయక్, సెక్రెటరీ జనరల్ బి.పురుషోత్తం,కో చైర్మన్ ఓబులేసు, లింగమూర్తి, డిప్యూటీ సెక్రటరీ జనరల్ లు కోటేశ్వరప్ప, రమణారెడ్డి, నరేష్ కుమార్, ఫ్యాప్టో కార్యదర్శులు వెంకటరత్నం, డా,అక్కులప్ప, కోశాధికారి రెహమాన్, కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, రామాంజనేయులు, రవీంద్ర, మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పెన్షనర్ల సంఘం నాయకులు పెద్దన్న గౌడ్‌తో పాటు వివిధ ఫ్యాప్టో అనుబంధ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు, మద్దతు తెలియజేసిన ఉపాధ్యాయ సంఘం నాయకులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రాణ త్యాగం చేసైనా ప్రెస్ క్లబ్ ను కాపాడుకుంటాం!

**నేటి నుండే ఆమరణ నిరాహార దీక్ష**

**అనంతపురం,జూలై14.అక్షర టైమ్స్:–** వందలాది మంది జర్నలిస్టుల జీవితాలతో ముడిపడి ఉన్న అనంతపురం ప్రెస్ క్లబ్ ను ప్రాణత్యాగం చేసైనా కాపాడుకుంటామని పలువురు దీక్షలో కూర్చున్న జర్నలిస్టులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అనంతపురం ప్రెస్ క్లబ్ కు తక్షణం ఎన్నికలు నిర్వహించాలనే ప్రధాన డిమాండ్ తో ప్రెస్ క్లబ్ ఎదుట జర్నలిస్టులు చేపట్టిన రిలే దీక్ష మంగళవారం మూడో రోజు కు చేరుకుంది. ప్రజాస్వామ్య బద్ధంగా రాజకీయ పార్టీలకు, జర్నలిస్టు యూనియన్లకు అతీతంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు స్వచ్ఛందంగా చేస్తున్న ఈ దీక్షలను చూసి ఎందరో ప్రజాస్వామ్యవాదులు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. అయితే జిల్లా అధికార యంత్రాంగం నుండి గాని, ఎన్నికల కోసమే గత ఆరునెలల కిందట ఏర్పాటైన తాత్కాలిక హడ్ హక్ కమిటీ సభ్యుల నుండి గాని దీక్షపరులకు ఎలాంటి స్పష్టమైన హామీలేని కారణంగా ఆందోళన కార్యక్రమం మరింత ఉధృతం చేస్తున్నట్లు ప్రకటించారు. మూడవరోజు దీక్షలకు మద్దతు తెలిపిన వారిలో.. మద్దతు తెలిపిన వారిలో.. జై భీమ్ రామాంజనేయులు, సురేష్, ఎస్సీ జన సంఘం రాష్ట్ర నాయకుడు దాసగారిపల్లి



కుల్లాయప్ప, ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ నాయకులు సాకే హరి, మాల మహానాడు అధ్యక్షుడు సుగమంచి శ్రీనివాసులు, సామాజిక కార్యకర్త డిస్కవర్ అనిల్ కుమార్ రెడ్డి, ఫైట్ ఫర్ రైట్స్ వ్యవస్థాపకులు కేపీ రాజు, శంకర్ రెడ్డి, బేడ బుడగ జంగం రాష్ట్ర కార్యదర్శి సిరిశాల అంజి, గిరిజన నాయకులు బాబు నాయక్, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు పవన్ శ్రీధర్ రమణ, ఏఐఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి, ఎస్సీ, ఎస్టీ ప్రజా సమైక్య వ్యవస్థాపక అధ్యక్షులు మద్దెలచెరువు మల్లీ, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి, ఇన్సాఫ్ అధ్యక్షుడు జాఫర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు



తెలియజేశారు.

**రేపటి నుంచే ఆమరణ నిరాహార దీక్ష**

అనంతపురం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి ఏకైక కారణమైన ఎన్నికలు నిర్వహించాలనే ప్రధాన డిమాండ్ తో నేటి నుంచి (15-7-2026) ఆమరణ నిరాహార దీక్షలకు పోతున్నట్లు దీక్షలో కూర్చున్న పలువురు సీనియర్ జర్నలిస్టులు చెరుకూరి రామాంజనేయులు, రవి, రామ్మూర్తి, హరి, భాస్కర్ తదితరులు తమ స్పష్టమైన వైఖరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు, కుల ప్రజా సంఘాల నాయకులు మద్దతుగా నిలిచారు.

# పశుగ్రాస వారోత్సవాల ముగింపు - రైతులకు అవగాహన కార్యక్రమంలో జిల్లా పశుపోషణ శాఖఅధికారి డా" ప్రేమ్చంద్

**ఎంపీపీ దాసరి సునీత**

**బుక్కరాయ సముద్రం, జులై 14.అక్షర టైమ్స్:–** బుక్కరాయసముద్రశీ మండల వ్యాప్తంగా ఈనెల 7 నుండి 14 వరకు నిర్వహించిన పశుగ్రాస వారోత్సవాల ముగింపు కార్యక్రమం బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి గ్రామంలోని పశుగ్రాస విత్తన ఉత్పత్తి క్షేత్రంలో ఘనంగా జరిగింది. డా. ప్రేమ్చంద్ మాట్లాడుతూ పశుపోషణలో పశుగ్రాసం చాలా ముఖ్యమని, తక్కువ ఖర్చుతో అధిక పాల దిగుబడి పొంది రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఎంపీపీ సునీత మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పశుగ్రాస పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని, వీబీజీ రాంజీ కార్యక్రమం కింద బహువార్షిక పశుగ్రాసాలు పెంచుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. బుక్కరాయసముద్రం సహాయ సంచాలకులు 75% ధాన్యపు జాతి ० 25% పప్పు జాతి పశుగ్రాసాలు వాడితే పశువుల ఉత్పత్తి, పునరుత్పత్తి బాగుంటుందని



వివరించారు. జేడీ మాజీ ఎఫ్ ఎఫ్ డి ఓ డా. రాధిక ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్" పద్ధతి గురించి చెప్పారు. వర్షం పడకముందే వివిధ రకాల విత్తనాలు వేయడం వల్ల తక్కువ వర్షానికే పంటలు వస్తాయని, నేల కూడా సారవంతమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో




పాల్గొన్నవారు పశుగ్రాస విత్తన ఉత్పత్తి క్షేత్రం ఏడి డా. సుబ్రహ్మణ్యం, శిక్షణా కేంద్రం ఏడి డా. రామచంద్ర రెడ్డి, మండల పశువైద్యాధికారి డా. గోవిందరాజు రత్నకుమార్ మరియు పలు గ్రామాల రైతులు. పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు పంటల బీమా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం లో కెవికె శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారులు





**బుక్కరాయసముద్రం,జూలై14.అక్షర టైమ్స్:–** రేగడి కొత్తూరు,గోవిందం పల్లెలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం భూసార పరీక్షలు, పంటల బీమా, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించిన,బుక్కరాయసముద్రం మండలం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రేగడి కొత్తూరు మరియు గోవిందం పల్లె గ్రామాలలో పొలం పిలుస్తోంది అవగాహన కార్యక్రమం నిర్వహించిన,కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మల్లీశ్వరి మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. భూసార ఫలితాలకు అనుగుణంగా రసాయనిక ఎరువులు వాడాలని తెలిపారు. కేవీకె లో రైతులకు భూసార పరీక్షల ఫలితాలతో పాటు విత్తనాలు కూడా అందజేస్తామని చెప్పారు. ప్రస్తుతం కంది యల్ ఆర్ జి -52 రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు బైబాక్ పద్ధతిలో రైతులకు ఇస్తామని తెలిపారు. కిసాన్ సారథి యాప్ గురించి కూడా రైతులకు అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారిలి మాట్లాడుతూ ఏపీ అయిమ్స్ యాప్ గురించి వివరించారు. రైతులందరూ పంట నమోదు తప్పకుండా చేయించుకోవాలని కోరారు. ఎల్-నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. అలాగే రైతులందరూ పంటల బీమా ప్రీమియం ను కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా చెల్లించాలని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పెద్దన్న ప్రకృతి వ్యవసాయం మరియు ఫెర్టిలైజేషన్ పద్ధతుల గురించి వివరించారు.మైక్రో ఇరిగేషన్ అధికారిని హరిత సూక్ష్మ సేద్య పరికరాలపై సబ్సిడీ గురించి క్లుప్తంగా తెలియజేశారు. వ్యవసాయ విస్తరణ అధికారి నగేష్, వ్యవసాయ అధికారి శ్యాంసుందర్ రెడ్డి రైతు సేవా కేంద్ర ఇన్చార్జి చౌడేశ్వరి గ్రామ రైతులు భాస్కర్ రెడ్డి, ఈశ్వరయ్య మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 17న పీవీకేకేలో యాక్సెంచర్ పూల్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్

**అనంతపురం,జూలై14.అక్షర టైమ్స్:–** అనంతపురంలోని రుద్రంపేట, సనప రోడ్డులో ఉన్న పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రముఖ బహుళజాతి సంస్థ యాక్సెంచర్ ఆధ్వర్యంలో పూల్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ను జూలై 17 (శుక్రవారం) ఉదయం 9.00 గంటలకు నిర్వహిస్తున్నట్లు కళాశాల డీన్ -- ప్లేస్‌మెంట్స్ డా. సి. భాను కిరణ్ తెలిపారు. ఈ నియామక ప్రక్రియకు 2023, 2024, 2025, 2026 సంవత్సరాల్లో ఉత్తీర్ణులైన ఏదైనా బి.టెక్, ఏదైనా డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ అభ్యర్థులు అర్హులని, ఫ్రెషర్స్‌తో పాటు గరిష్టంగా నాలుగు సంవత్సరాల అనుభవం ఉన్న అభ్యర్థులు కూడా పాల్గొనవచ్చుని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు టెక్నికల్ సపోర్ట్ విభాగంలో రూ.3.5 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు వార్షిక వేతన ప్యాకేజీ అందించనున్నట్లు తెలిపారు. ఉద్యోగ స్థానం బెంగళూరు అని వెల్లడించారు. అభ్యర్థులకు అద్భుతమైన ఆంగ్ల కమ్యూనికేషన్ నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఎంపిక ప్రక్రియలో హెచ్‌ఆర్ స్క్రీనింగ్, కమ్యూనికేషన్ అసెస్‌మెంట్, ఆపరేషన్స్ రౌండ్, ఫైనల్ హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు జూలై 17న ఉదయం 9.00 గంటలకు అవసరమైన విద్యార్హతల ధ్రువపత్రాలు, రెజ్యూమ్ తో నేరుగా పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు కోరారు.

# అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్ల అరెస్ట్ రూ.4.80 లక్షల బంగారం స్వాధీనం

**వజ్రకరూరు-గుంతకల్ కేసులు ఛేదించిన పోలీసులు.. బైక్,కత్తి స్వాధీనం**



**ఉరవకొండ,జూలై14.అక్షర టైమ్స్:–** వజ్రకరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు ఛేదించి ఇద్దరు అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్లను అరెస్ట్ చేశారు. మంగళవారం కొనకొండ్ల గ్రామ శివారులోని జాతీయ రహదారి-67 ఫ్లైఓవర్ సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారు మహారాష్ట్రకు చెందిన అమన్ దీపక్ రౌత్ (25), ప్రస్తుతం కర్ణాటకలో నివాసం ఉంటుండగా, కర్ణాటక ధార్వాడ్ జిల్లాకు చెందిన ఆకాష్ షికారి (21)గా పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి వజ్రకరూరు పీఎస్ పరిధిలో చోరీకి గురైన 26 గ్రాముల బంగారు తాళిబొట్టు గొలుసు, గుంతకల్ రూరల్ పీఎస్ పరిధిలో చోరీ చేసిన 30 గ్రాముల బంగారు తాళిబొట్టు గొలుసు, ఒక బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్, ఒక కత్తిను స్వాధీనం చేసుకున్నారు. రెండు కేసుల్లో కలిపి స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాల విలువ సుమారు రూ.4.80 లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు తెలిపారు.

# శింగనమల మండల స్థాయి అనంత ఛాంపియన్‌షిప్‌లో జెడ్పీహెచ్ఎస్ పెరవలి విద్యార్థుల ప్రతిభ






**శింగనమల,జులై14.అక్షర టైమ్స్:–** ఆకులేడు ఉన్నత పాఠశాలలో ఈరోజు నిర్వహించిన శింగనమల మండల స్థాయి అనంత ఛాంపియన్‌షిప్ పోటీలలో జెడ్పీహెచ్ఎస్ పెరవలి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అండర్-14 ఖోఖో బాలుర విభాగంలో జెడ్పీహెచ్ఎస్ పెరవలి జట్టు విజేతగా నిలిచి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. అలాగే అండర్-14 ఖోఖో బాలికల విభాగంలో జెడ్పీహెచ్ఎస్ పెరవలి జట్టు ఫైనల్ వరకు చేరి రన్నర్స్‌గా నిలిచి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా విజేతలు, రన్నర్స్‌గా నిలిచిన క్రీడాకారులను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహా రెడ్డితో కలిసి శింగనమల మండల ఎంపీడీఓ భాస్కర్, మండల విద్యాశాఖ అధికారి ( ఎంఈఓ ) నరసింహరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు అభినందించారు. క్రీడాకారులు జిల్లా స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాల, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా అండర్ 14 ఖో ఖో బాలురు బాలికల విభాగంలోనూ జడ్పీహెచ్ఎస్ స్కూల్ పెరవలి ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ మరెన్నో ఇంకా ఆటలు గెలిచి స్కూల్ కి గ్రామానికి మంచి పేరు సంపాదించి పెట్టాలని ముక్కర హరినాథ్ మాట్లాడడం జరిగింది. మండల కన్వీనర్ అయిన మారుతి నాయుడు ఎస్ఎంసి చైర్మన్ వరదరాజులు పిల్లలను అభినందించారు మరియు ఉపాధ్యానీ ఉపాధ్యాయులు కూడా పిల్లల్ని అభినందించారు

# ఎస్ఐఆర్ ప్రక్రియ ఈనెల 24 వరకు గడువు



**పామిడి,జూలై14.అక్షర టైమ్స్:–** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమము ను కేంద్ర ఎన్నికల కమిషనర్, రాష్ట్రప్రభుత్వం నిర్ణయం ప్రకారం జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 24 వరకు గడువు పెంచినట్లు మండల తహసిల్దార్ షర్మిల మంగళవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఓటర్ల జాబితా సవరణ సమగ్ర సర్వే 100% సాధించేందుకు మరో పది రోజులు గడువు పెంచిందని, ఈ లోగా విఎల్ఓలు, బిఎల్ఎ లు ఇల్లులు తిరిగి సర్వే నిర్వహించాలని, దీనివల్ల తప్పు ఒప్పులను సవరించుకోవాలని ఆమె తెలిపారు. అలాగే ఈ నెల 31వ తేదీన ముసాయిధ ఓటర్ల సవరణ జాబితా విడుదల అవుతుందని, ఇంకా ఎవరైనా తప్పిపోయిన వారు సుదీర్ఘ దూరప్రాంతంలో ఉన్నవారు కూడా త్వరపడి ఎన్యుమరేషన్ ఫారం పూర్తి చేసి ఆ ప్రాంతం సచివాలయ బిఎల్ఓలకు అందజేయాలని ఈ చివరి అవకాశమును సంపూర్ణముగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.


भारत निर्वाचन आयोग
ELECTION COMMISSION OF INDIA
Nirvachan Sadan, Ashoka Road, New Delhi-110001

No.23/2026-ERS (Vol.-II)
Dated: 14th July, 2026.

To,
The Chief Electoral Officer,
Amravati,
Andhra Pradesh

CCC

Subject:- Special Intensive Revision (SIR) of Electoral Roll w.r.t. 01.07.2026 as the qualifying date-Revised Schedule-regarding.

Sir,

I am directed to refer to the Commission's order No. 23/2025-ERS (Vol.II) dated 14.05.2026, related to schedule of the Special Intensive Revision and your request vide letter no. 610/Elecs.B/A1/2026-59 dated 13.07.2026, and to state that the Commission has decided to revise the said schedule for Andhra Pradesh as below-

| Sl. No. | Revision Activities | Revised Schedule |
|---|---|---|
| 1. | House to house visits by BLOs | 15.06.2026 to 24.07.2026 |
| 2. | Rationalization/ Re-arrangement of Polling Stations | By 24.07.2026 |
| 3. | Draft Publication | 31.07.2026 |
| 4. | Period for filling claim & objections | 31.07.2026 to 30.08.2026 |
| 5. | Notice Phase/Disposal of claims & objections | 31.07.2026 to 28.09.2026 |
| 6. | Final publication | 03.10.2026 |

3. All the officials/officers concerned shall be informed of the Commission's above decision and wide publicity to the modified schedule shall be made through all available media. Political Parties shall also be informed of the modified schedule in writing.

Yours faithfully,

(SANDEEP KUMAR)
UNDER SECRETARY

## పామిడి శ్రీసరస్వతి విద్యా మందిరంలో చిన్నారి మనస్వి జన్మదిన వేడుకలు





**పామిడి,జూలై14.అక్షర టైమ్స్:-** స్థానిక పామిడి పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యామందిరంలో1వ. తరగతి చదువుతున్న మండ్ల మనస్వి జన్మదిన వేడుకలు పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ బృందం, తోటివిద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మనస్వి కేక్ కట్ చేసి తన పుట్టినరోజును ఆనందంగా జరుపుకుంది. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు చిరంజీవి మనస్వికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యలో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం తోటి విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేసి ఆనందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని చిన్నారి మనస్వికి ఆశీస్సులు అందించారు.

## రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో షాదాబ్



**గాండ్ల పెంట,జులై14.అక్షర టైమ్స్:-** జులై నెల ఐదు వరకు వేరుశనగ కంది పంటలు సావు చేసుకోవచ్చననీ ఏవో షాదాబ్ రైతులకు అవగాహన కల్పించారు మల్లమీదపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు పంట సాగు వాతావరణ ఆధారిత భీమా ప్రధానమంత్రి వసల్ బీమా చెల్లింపులపై అవగాహన కల్పించారు వాతావరణ ఆధారితద్దిమా ఏప్రిల్1 నుండి జులై 15 మధ్య పంట రుణం పొందిన రైతులు వేరుశనగ పత్తి దానిమ్మ బత్తాయి టమోటా సాగు చేసిన రైతులకు వర్తిస్తుందని ప్రధానమంత్రి వసల్ బీమాలు ఆగస్టు 15 లోపు వరి జొన్న మొక్కజొన్న ఆముదం పంటలకు మిగతా పంటలకు జులై 31 లోపు ప్రీమియం చెల్లించాలని సూచించారు పై తెలుగు సాగు చేసే వేరుశనగ పంటలో పాటించాల్సిన మొలకలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విహెచ్ఎ మనోహర్ ఎంపీఓ అశ్విని రైతులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ మండల ప్రధాన కార్యదర్శి పరిశీలన

ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు నిర్వహించాలని సూచన



**గుడిబండ,జూలై14.అక్షర టైమ్స్:-** గుడిబండ మండల పరిధిలోని జమ్మలబండ గ్రామపంచాయతీ సచివాలయంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ వెరిఫికేషన్ ప్రక్రియను గ్రామ మాజీ సర్పంచ్, తెలుగుదేశ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా వెరిఫికేషన్ పనులు సక్రమంగా జరుగుతున్నాయా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందుతున్నాయా అనే అంశాలను వారు పరిశీలించారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడి వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలు అవసరమైన పత్రాలతో సచివాలయానికి వచ్చి వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఈ ఎస్ మంజునాథ, ప్రతినిధులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ని కలిసిన గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,గుమ్మనూరు ఈశ్వర్



**గుంతకల్,జూలై14.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి :** ఆంధ్రప్రదేశ్ సచివాలయం నందు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ని పయ్యావుల కేశవ్ ని ఆయన చాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసిన గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు టిడిపి గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ అనంతరం మంత్రి కేశవ తో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గం ఉన్న 12 చెరువులకు రాగులపాడు హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీటిని అందించాలని కోరారు ప్రజలకు చెరువులకు నీటి సమస్య ఇబ్బందులు కలగకుండా చేయాలని కోరిన గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు యువనేత టిడిపి గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ అలాగే స్పందించిన ఆర్థిక శాఖ మంత్రి పయవుల కేశవ్ మాట్లాడుతూ ఖచ్చితంగా చెరువులకు నీటిని అందిస్తామని చెప్పారు అలాగే ప్రజలు బాగుంటేనే మనమందరం బాగుంటం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు మరియు ఆయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు ఫ్యామిలీ పాల్గొన్నారు.

## జూలై 18న ప్రత్యేక లోక్ ఆదాలత్: సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు



**ధర్మవరం,జులై14.అక్షర టైమ్స్:-** పట్టణంలోని ధర్మవరం కోర్టులో జూలై 18వ తేదీన ప్రత్యేక లోక్ అదాలకు నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి నందిని, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వెంకట హరీష్ తెలిపారు. కోర్టులో న్యాయవాదులతో సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు చాంబర్లో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక లోక్ అదాలత్ లో ఎన్ఐ యాక్ట్ కు సంబంధించిన చెక్ బౌన్స్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా జూలై 18వతేదిన నిర్వహించే స్పెషల్ లోక్ అదాలత్ లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# సీబీఆర్ డ్యాం బాధితులకు పునరావాస పరిహారం వెంటనే చెల్లించాలి

వెంగమేష్ చౌదరి

చల్లా శ్రీనివాసులు



**ముదిగుబ్బ,జూలై14.అక్షర టైమ్స్:-** సత్యసాయి జిల్లా ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల సరిహద్దులో కడప జిల్లా పార్లపల్లి వద్ద నిర్మించిన చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్) కారణంగా నివాసాలు కోల్పోయిన బాధితులకు తక్షణమే పునరావాస నష్టపరిహారం చెల్లించాలని జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జాతీయ కన్వీనర్ బాసినేని వెంగమేష్ చౌదరి, సీపీఐ పార్టీ ముదిగుబ్బ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో వారు మాట్లాడుతూ, దాదాపు 20 ఏళ్ల క్రితమే నిర్మాణం పూర్తయిన ఈ రిజర్వాయర్ వల్ల సత్యసాయి జిల్లాలోని ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల పరిధిలో సుమారు 13 గ్రామాల్లో భూములు, ఇళ్లు ముంపునకు గురయ్యాయని తెలిపారు. ఈ గ్రామాల్లో చాలావరకు బాధితులకు పునరావాస పరిహారం అందించినప్పటికీ, ముదిగుబ్బ మండలం చిన్నకోట్ల పంచాయతీ పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి మాత్రం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2005లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఒక్కో ఇంటికి రూ.2.50 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని జీవో జారీ చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకుని ఎర్రగుంటపల్లి గ్రామంలోని సుమారు 250 మంది బాధితులకు ఒక్కో ఇంటికి రూ.10 నుంచి రూ.13 లక్షల వరకు పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని, మొత్తం రూ.25 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గత 20 ఏళ్లుగా గ్రామస్తులు తమకు రావాల్సిన పరిహారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగలేదని తెలిపారు. అలాగే గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌లకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. అందువల్ల ప్రస్తుత ప్రభుత్వం ఇకనైనా స్పందించి ఎర్రగుంటపల్లి గ్రామ బాధితులకు తక్షణమే పునరావాసానికి తగిన నష్టపరిహారం మంజూరు చేసి న్యాయం చేయాలని బాసినేని వెంగమేష్ చౌదరి, చల్లా శ్రీనివాసులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# చివరి దశకు చేరిన పాఠశాల నూతన భవన నిర్మాణ పనులు

ఆధునిక సౌకర్యాలతో త్వరలో విద్యార్థినులకు అందుబాటులోకి

గ్రామీణ బాలికల విద్యాభివృద్ధికి మైలురాయిగా నిలవనున్న ప్రాజెక్టు



**గుడిబండ,జూలై14.అక్షర టైమ్స్:-** గుడిబండ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల నూతన భవనం పనులు తుదిదశకు చేరుకోవడంతో స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఈ భవనం త్వరలోనే పూర్తై విద్యార్థినుల వినియోగానికి అందుబాటులోకి రానుండటంతో మండలంలో విద్యా రంగానికి కొత్త ఊపు రానుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, 2019లో ఈ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టినప్పటికీ నిధుల కొరత, పరిపాలనా సమస్యల కారణంగా పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో విద్యార్థినులు తాత్కాలిక గదుల్లోనే చదువులు కొనసాగించాల్సి వచ్చింది. సరిపడా తరగతి గదులు లేకపోవడం, ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం వంటి సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్థానికులు తెలిపారు. తరువాత ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేయడంతో నిర్మాణ పనులు మళ్లీ వేగం పుంజుకున్నాయి. ప్రస్తుతం భవన నిర్మాణం చివరి దశలో ఉండగా, మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి త్వరలోనే విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకురావడానికి అధికారులు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. నూతన భవనంలో విశాలమైన తరగతి గదులు, ఆధునిక సైన్స్ ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం, ప్రత్యేక మరుగుదొడ్లు, పారిశుద్ధ్య వసతులు, భద్రతా ఏర్పాట్లు కల్పిస్తున్నారు. ఈ సౌకర్యాలు గ్రామీణ ప్రాంత బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఎంతో దోహదపడతాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ, "ఇన్నేళ్లుగా మా పిల్లలు సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఆధునిక సౌకర్యాలతో కూడిన కొత్త భవనం సిద్ధం కావడం ఎంతో సంతోషంగా ఉంది. మంచి వాతావరణంలో చదువుకునే అవకాశం లభిస్తే వారి భవిష్యత్తు మరింత మెరుగుపడుతుంది" అని తెలిపారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ, "గుడిబండ ప్రాంతంలో బాలికల విద్యాభివృద్ధికి ఈ భవనం ఒక మైలురాయిగా నిలుస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినులకు కూడా పట్టణ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి రావడం అభినందనీయం. ప్రభుత్వం మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి కొత్త భవనాన్ని విద్యార్థినులకు అంకితం చేయాలి" అని కోరారు. విద్యార్థినులు కూడా కొత్త భవనంలో చదువుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆధునిక తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ప్రయోగశాలలు, గ్రంథాలయం వంటి సౌకర్యాలు తమ విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నూతన భవనం అందుబాటులోకి రావడం ద్వారా గుడిబండ మండలంలో బాలికల విద్యకు మరింత ప్రోత్సాహం లభించనుందని, గ్రామీణ విద్యాభివృద్ధికి ఇది ఒక ఆదర్శ ప్రాజెక్టుగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామికి 50వేల 116లు వితరణ: ఎఈ

## అక్షర టైమ్స్ దినపత్రిక వార్తకు స్పందన



**పామిడి,జూలై14.అక్షర టైమ్స్:-** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయ పునర్నిర్మాణం కోసం మండల విద్యుత్ శాఖ అధికారి కె.మధుసూదనరావు, భార్య వహీదా దంపతులు మంగళవారం 50వేల116 రూపాయలు వితరణగా పురోహితుడు పురుషోత్తంకు అందజేశారు. పెన్నానది ఒడ్డున దాదాపు 500 సంవత్సరాల క్రితం నిర్మింపబడి ఎంతో మహిమలు కలిగి ప్రసిద్ధి చెందిన శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి దేవాలయం శిథిలావస్థకు చేరడంతో పునఃనిర్మాణం చేపట్టడం కోసం ప్రభుత్వం 1కోటి 60 లక్షల రూపాయలు మంజూరు చేయగా దీనికి మ్యాచింగ్ గ్రాంట్ 40 లక్షలు భక్తుల ద్వారా విరాళాలు సేకరించి మ్యాచింగ్ గ్రాంట్ కోటాను ప్రభుత్వానికి అందజేయాల్సి ఉండగా అందులో భాగంగా ప్రథ ప్రథమముగా ఏఈ మధుసూదనరావు ఇచ్చిన 50 వేల 16 రూపాయలు ఎంతో అమూల్యమైనదని కమిటీ వారు ఆయనతోపాటు కుటుంబ సభ్యులను సత్కరించారు. సందర్భంగా ఏఈ కె.మధుసూదనరావు మాట్లాడుతూ సమస్త జీవరాశి దేవుని అనుగ్రహముతో జీవింపబడుచున్నవని, అలాంటి దేవుని ఆలయ నిర్మాణమునకు ఎంత ఇచ్చినను తక్కువే అన్నారు. భగవంతుని కృప కరుణ కటాక్షం కోసం తపించే మహా భక్తులు ఎందరో కలరని, వారిలో నేను ఎంత అన్నారు. ఆయన దంపతులతో పాటు ఆయన తల్లి, కూతురు కుటుంబ సమేతంగా శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి వారిని మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు అర్చనలు చేయించారు. ఈ కార్యక్రమంలోఏఇ మధుసూదనరావు, ఆయన కుటుంబ సభ్యులు, దేవాలయ ప్రధాన పురోహితుడు పురుషోత్తం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


తెలుగు దినపత్రిక అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
epaper.akshratimes.com
14 Jul 2026 - Page 2

శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయ పునఃనిర్మాణంకు చేయూతనివ్వండి

ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన లక్ష్మీ చెన్నకేశవస్వామి

**పామిడి,జూలై13.అక్షర టైమ్స్:-** పామిడి పట్టణంలో శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి దేవాలయములో ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని సోమవారం స్వామివారికి విశేషపూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ప్రస్తుతం దేవాలయం 500 సంవత్సరాల క్రితం వెలసి మహాప్రసిద్ధి చెందిన అతి పురాతన దేవాలయం. ప్రస్తుతం ఆ దేవాలయం శిథిలావస్థకు చేరుకుంది. అందుకని ఆలయ పునఃనిర్మాణంను నిర్మించదలచామని ఆలయ కమిటీ,అర్చకులు పురుషోత్తం భక్తులకు తెలిపారు. ఇందులకు దేవాదాయశాఖ వారు సిజియఫ్ నిధుల కింద 1కోటి 60 లక్షలు మంజూరు చేశారని, దీనికి మ్యాచింగ్ గ్రాంట్ 40 లక్షలు భక్తుల ద్వారా విరాళాలు సేకరించవలసి ఉన్నదని వారు తెలిపారు. కావున దేవాలయ పునఃనిర్మాణమునకు దాతలు విరాళాలు ఇచ్చి స్వామివారి కృపకు పాత్రులు అవుదురని కోరుతున్నారు. పవిత్రమైన దైవ కార్యమును దాతలు భక్తులు సహృదయంతో విరాళాలు ఇచ్చి స్వాముల వారితో పాటు శిలాఫలకాలపై దాతల పేర్లు చిరస్థాయిగా ఉంటాయని పురోహితుడు పురుషోత్తం విజ్ఞప్తి చేశారు.

# తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్టిలో ఉంచుకుని పంటల భీమా గడువు పొడిగించాలి

గుంతకల్ నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు

బాబు రావ్ యాదవ్ డిమాండ్



**గుంతకల్,జూలై14.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి :** గుంతకల్ పట్టణం నందు గల వైసిపి రైతు విభాగం అధ్యక్షుడు బాబురావు యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం నియోజకవర్గం వ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం లోటు నమోదు కావటంతో ఇంకా పూర్తి స్థాయిలో పంటల సాగు చేయలేదని ఇలాంటి పరిస్థితులలో భీమా గడువు రేపటి ముగియటం రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని పేర్కొన్నారు. గత జగన్ ప్రభుత్వం అమలు చేసిన ఉచిత పంటల భీమా పథకాన్ని రద్దు చేయటం వలన రైతులు ఇప్పటికే, నష్టపోయారని ఇప్పుడు స్వచ్ఛందంగా భీమా ప్రీమియం చెల్లించాలని చెప్పటం రైతులపై అదనపు భారం అవుతుందని విమర్శించారు. అందువలన భీమ గడువు పొడిగించటం అత్యవసరం అని,ప్రీమియం ను ఈ నెల జులై 31 వరకు పొడిగించి రైతులకు రక్షణ కల్పించాలని సంబంధించిన జిల్లా అధికారులను కోరటం జరిగింది. అలాగే పీఎం కిసాన్ నిధుల ఇంత వరకు రైతులకు జమ కాలేదు.. వారి గురించి ఎంపీ అంబికా లక్షినారాయణ చొరవ తీసుకుని తక్షణమే రైతులకు న్యాయం చేయాలనీ కోరటం జరిగింది. గత నెల 20 వ తేదిన విడుదల చేసిన నిధులు ఎక్కడ పోయాయో తెలియటం లేదని.. సంబంధించిన అధికారులను అడిగితే మాకు తెలియదు అని సమాధానం చెప్పటం ఎంతవరకు సహజం అని, ఈ కూటమి ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించటం జరిగింది.. ఈ కార్యక్రమంలో వైసిపి రైతు విభాగం అధ్యక్షుడు బాబురావు యాదవ్ తో పాటు రైతులు మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ,ఆత్మీయత ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

అధ్యక్షులు జయసింహ

శెట్టిపీ జయ చంద్రారెడ్డి



**ధర్మవరం,జులై14.అక్షర టైమ్స్:-** రోటరీ క్లబ్, ఆత్మీయ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ధర్మవరం సంయుక్తంగా రెవెన్యూ డివిజన్ పరిధిలోని చెన్నై కొత్తపల్లి మండలం జడ్పీ ఉన్నత పాఠశాలలో జూలై 19వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, ఆత్మీయ ట్రస్ట్ శెట్టిపి రామిరెడ్డి, శెట్టిపి జయ చంద్రారెడ్డి తెలిపారు. ఉచిత కంటి శిబిరం యొక్క కరపత్రాలను ధర్మవరం పట్టణంలోని సాంస్కృతిక మండలి లో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చెన్నై కొత్తపల్లి మండలం వెంకటం పల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషుల జర్రీ పోతుల వెంకటరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యుల దాతృత్వంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం రోటరీ క్లబ్, ఆత్మీయ ట్రస్టు,శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున చెన్నై కొత్తపల్లి మండలము చుట్టుపక్కల గల గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంటి ఆరోగ్యమును కాపాడుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో ఉచిత కంటి వైద్య చికిత్సలతో పాటు ఉచిత రవాణా, ఉచిత వసతి, ఉచిత కంటి ఆపరేషన్లు, ఉచితంగా కంటి అద్దాలు కూడా ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలిగాళ్ళ వెంకటేశు, నరేంద్ర రెడ్డి, ఆత్మీయ ట్రస్ట్ ప్రతినిధులు హీ దయతుల్లా , శ్రీనివాస్ రెడ్డి, రోటరీ క్లబ్ సెక్రటరీ చంద్రశేఖర్, ట్రెజరర్ పెద్దారెడ్డి, యుటిఎఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, అమర్ నారాయణరెడ్డి, మేరీ వర కుమారి ,నాగేంద్రమ్మ, జింక హరికృష్ణ, .రామాంజనేయులు, రాంప్రసాద్, బిల్లే రామాంజనేయులు, పూజారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ నేతన్న భరోసా పథకం తేదీని వెంటనే ప్రకటించాలి

**ఏపీ చేనేత కార్మిక సంఘం డిమాండు**



**ధర్మవరం,జులై14.అక్షర టైమ్స్:-** చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ నేతన్న భరోసా పథకం తేదీని వెంటనే ప్రకటించాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జె వి రమణ, చేనేత జిల్లా నాయకులు ఎస్ హెచ్ భాష డిమాండ్ చేశారు. పట్టణంలోని చేనేత కార్మిక సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ .చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు మా ప్రభుత్వం నేతన్న భరోసా పథకం ద్వారా ప్రతి చేనేత కార్మికునికి 25 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగినదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ చేనేత కార్మికులకు చేనేత భరోసా పథకం అమలు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు అనేక రకాల కష్టాల్లో, నష్టాల్లో ఉన్నారని చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకం అమలు అయితే కొంత ఊరటగా ఉంటుందని తెలిపారు. కానీ రాష్ట్రబడ్జెట్లో చేనేత కార్మికులకు బడ్జెట్ కేటాయించలేదని , కానీ చేనేత జౌళీ శాఖ మంత్రివర్యులు త్వరలో చేనేత భరోసా పథకం అమలు చేస్తామని ప్రకటించడం జరిగినదని తేదీని ప్రకటించకుండా త్వరలో అనడం చేనేత కార్మికులను మభ్యపెట్టడం తప్ప మరొకటి కాదని తెలిపారు .కనీసం ఆగస్టు ఏడో తారీఖున చేనేత జాతీయ దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకమును అమలు చేయాలని అదే విధంగా చేనేత కార్మికులకు మూడు సెంట్ల స్థలమున కేటాయించి, వర్క్ షెడ్ తో కూడిన ఇంటిని నిర్మించి ఇవ్వాలని, స్వంత స్థలం ఉన్న వారికి ఆరు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం ఉచితంగా ఇవ్వాలని, చేనేత కార్మికులకు 50 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ ఈ రెండు సంవత్సరాలలో ఒక్క చేనేత కార్మికునికి కూడా చేనేత పింఛన్ మంజూరు చేయలేదని మండిపడ్డారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును చేనేత అనుబంధ వృత్తుల వారికి కూడా అమలు చేయాలని తెలిపారు.చేనేత కార్మికుల అనేక రకాల సమస్యల పరిష్కారం జూలై 20వ తేదీ ధర్మవరం ఆర్ డి ఓ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు కావున ప్రతి చేనేత కార్మికుడు ఈ ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఖాదర్బాషా గుంపు హరి, సిఐటియు నాయకులు ఆదినారాయణ పాల్గొన్నారు.

# ధర్మవరంలో జూలై 20న శ్రీ జగన్నాథ రథయాత్రలో పాల్గొననున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**శ్రీ జగన్నాథ రథయాత్రను**

**అత్యంత వైభవంగా నిర్వహిద్దాం**

**రథయాత్ర మార్గమంతా భద్రత, ట్రాఫిక్, సేవా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలి**

**రథయాత్ర ఏర్పాట్లను పరిశీలించిన హరీష్ బాబు**

**ధర్మవరం,జూలై14.అక్షర టైమ్స్:-** శ్రీ జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండాలని ధర్మవరం హరీష్ బాబు సూచించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ సూచనల మేరకు మంగళవారం ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ధర్మవరం ఇస్కాన్ మందిరాన్ని సందర్శించి, ఈ నెల 20వ తేదీ సోమవారం నిర్వహించనున్న శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఇస్కాన్ ధర్మవరం బలిజ కళ్యాణ మండపం గురువులు, ఆలయ నిర్వాహకులతో సమావేశమైన హరీష్ బాబు, రథయాత్ర నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై సమగ్రంగా చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఆధ్యాత్మిక వాతావరణానికి తగిన రీతిలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.ఆయన మాట్లాడుతూ..జూలై 20వ తేదీ సోమవారం ఉదయం 6 గంటలకు ప్రత్యేక పూజలు, అనంతరం తులసి పూజ, ఉదయం 7 గంటలకు శ్రీ జగన్నాథ స్వామి, బలభద్ర స్వామి, సుభద్ర అమ్మవార్ల రథప్రవేశ కార్యక్రమం, మధ్యాహ్నం 3 గంటలకు రథయాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి కార్యక్రమం నిర్ణీత సమయానికి నిర్వహించేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే వేలాదిమంది భక్తులు పాల్గొనే ఈ మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని రథయాత్ర జరిగే మార్గమంతా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఆర్టీసీ బస్ స్టాండ్ నుండి ప్రారంభమయ్యే రథయాత్ర పాత శ్రీరాముల సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, అంజుమన్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, తిరిగి కళాజ్యోతి సర్కిల్, పాండురంగ స్వామి దేవాలయం, గాంధీనగర్ ప్రధాన వీధుల మీదుగా బలిజ కళ్యాణ మండపం వరకు కొనసాగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యం, ప్రసాద పంపిణీ, పరిశుభ్రత, వైద్య సేవలు, అత్యవసర సహాయక బృందాలు, స్వచ్ఛంద సేవకుల సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ రథయాత్ర మహోత్సవంలో పాల్గొననున్న నేపథ్యంలో, ఆయన పర్యటనకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లను కూడా సమన్వయంతో పూర్తి చేయాలని అధికారులకు, నిర్వాహకులకు సూచించారు. భక్తులందరూ ఎలాంటి అసౌకర్యం లేకుండా స్వామివారి దర్శనం, రథయాత్రలో పాల్గొనేలా అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇస్కాన్ గురువులు, ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ..రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ రాక తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. వేలాదిమంది భక్తుల సమక్షంలో శ్రీ జగన్నాథ స్వామివారి రథయాత్రను ధర్మవరం చరిత్రలో నిలిచిపోయే విధంగా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ఆలయ గురువులు, ఆలయ నిర్వాహకులు, సేవా బృంద సభ్యులు, భక్తులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రూ.18 సిగరెట్ ఇకపై రూ.72.. ఫిబ్రవరి నుంచి కొత్త ధరలు..

# తాగాలంటే పది సార్లు ఆలోచించాల్సిందే బాసూ

ఫిబ్రవరి 1వ తేదీ నుంచి సిగరెట్ తాగాలంటే ఇక ఒకసారి ఆలోచించాల్సిందే. సిగరెట్ల ధరలు భారీగా పెరగనున్నాయి. పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాలు, జీఎస్టీ రేట్లు పెంచడమే దీనికి కారణం. వీటిని ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. సిగరెట్లు, బీడీలు తాగే అలవాటు మీకు ఉందా..? అయితే వాటికి మీరు ఖర్చు పెట్టే బడ్జెట్ భారీగా పెరగనుంది. ఎందుకంటే త్వరలో సిగరెట్లు, బీడీలు, పాన్ మసాలా ధరలు భారీగా పెరగనున్నాయి. పొగాకు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పెంచడం, దీనికి సంబంధించి ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల్లో ఎక్సైజ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించడంతో వాటి ధరలు ఆమాంతం పెరగనున్నాయి. ఫిబ్రవరి 1 నంచి కొత్త జీఎస్టీ రేట్లను కేంద్రం అమలు చేయనున్నట్లు నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. దీంతో ఫిబ్రవరి నుంచి ధరలు ఆకాశాన్నంటనున్నాయి. దీంతో సిగరెట్ తాగాలంటే ఇక పెద్ద మొత్తంలో వదిలించుకోవాల్సిందే.



### ఎక్సైజ్ సుంకం భారీగా పెంపు

పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం 25 శాతం నుంచి 100 శాతానికి పెరగనుంది. సిగరెట్లపై వెయ్యి కర్రలకు రూ.200 నుంచి రూ.735 వరకు ఎక్సైజ్ సుంకం పెరగనుంది. సిగరెట్ రకం, పొడవును బట్టి ఈ ధర రూ.2,700 నుంచి రూ.11 వేల వరకు ఉంటుంది. దీని వల్ల సిగరెట్లు, సిగార్లు, గుట్కా, నమిలే పొగాకు లాంటి ధరలన్నీ ఊహించనంతగా పెరగనున్నాయి. ఇక నమిలే పొగాకుపై పన్నులు 25 శాతం నుంచి 100 శాతం వరకు, గుట్కా, పొగాకుపై 25 శాతం నుంచి 40 శాతం వరకు, ధూమపానం కోసం ఉపయోగించే పైపులు, పొగాకు మిశ్రమాలపై 60 శాతం నుంచి 300 శాతం వరకు పన్ను రేట్లు పెరగనున్నాయి.

### సిగరెట్ ధర ఎంత పెరుగుతుందంటే..?

జీఎస్టీ, ఎక్సైజ్ సుంకం రేట్లు పెంచడం వల్ల ప్రస్తుతం రూ.18గా ఉన్న సిగరెట్ ధర ఏకంగా రూ.72కు పెరుగుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో సిగరెట్ తాగాలంటే ఇక ఆలోచించాల్సిందే. ఇప్పటివరకు ఒక్కో సిగరెట్ ధర రూ.20లోపే ఉంటుండటంతో తక్కువ ధరే కదా అని చాలామంది తాగుతున్నారు. కొత్తగా దీనిని చాలామంది అలవాటు చేసుకుంటున్నారు. ఇప్పుడు భారీగా రేట్లు పెరగనుండటంతో సిగరెట్ తాగాలంటే భారీగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీంతో చాలామంది అలవాటు మానుకునే పరిస్థితి కూడా ఏర్పడే అవకాశముంది. ఎక్సైజ్ సుంకం, జీఎస్టీ రేట్లు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానుండటంతో కంపెనీలన్నీ సిగరెట్ల ధరలను పెంచేందుకు సిద్ధమవుతున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి మారిన సిగరెట్ల ధరలను మనం చూడవచ్చు.

# రైతులకు గుడ్ న్యూస్.. అకౌంట్లలో డబ్బులు పడేది అప్పుడే.. ఒక్కొక్కరికి..




పీఎం కిసాన్ 22వ విడత నిధుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ స్కీమ్ 22వ విడత నిధులు త్వరలో విడుదల కానున్నాయి. ఫిబ్రవరి 2026 నాటికి మీ ఖాతాల్లో రూ.2,000 జమ అయ్యే అవకాశం ఉంది. అయితే మీ %వ-ఛ్జ%, భూమి రికార్డుల అప్‌డేట్ పూర్తి కాకపోతే డబ్బులు రావు. పూర్తి వివరాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.. దేశంలోని కోట్లాది మంది చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక ఆసరాగా నిలుస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం తదుపరి విడతకు రంగం సిద్ధమవుతోంది. 2026 కొత్త సంవత్సరం ప్రారంభమైన వేళ, రైతులందరూ ఇప్పుడు 22వ విడత నిధుల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇంకా అధికారిక తేదీని ప్రకటించనప్పటికీ, గత రికార్డులను పరిశీలిస్తే ప్రతి నాలుగు నెలలకు ఒక విడతను విడుదల చేస్తారు. దీని ప్రకారం.. 2026 ఫిబ్రవరి నెలలో 22వ విడత నగదు రైతుల ఖాతాల్లో జమ అయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం విజయవంతంగా 21 వాయిదాలను పంపిణీ చేసింది.

### పథకం నేపథ్యం ప్రయోజనాలు

2019లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తారు. దాదాపు 9 కోట్ల మందికి పైగా రైతులకు లబ్ది చేకూరనుంది. విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు ఖర్చుల కోసం రైతులకు సాయం అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం

### మీ ఖాతాలో డబ్బులు జమ కావాలంటే ఇవి పాటించండి

చాలా సందరాల్లో చిన్న చిన్న పొరపాట్ల వల్ల రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావు. 22వ విడత ఎటువంటి ఆటంకం లేకుండా అందాలంటే రైతులు ఈ క్రింది పనులు పూర్తి చేయాలి పూర్తి చేయడం: మీ %ూవీ% కిసాన్ ఖాతాకు %వ-ఛ్జ% తప్పనిసరిగా పూర్తి చేయాలి. ఇది ఆన్‌లైన్‌లో లేదా సమీపంలోని సీఎస్సీ కేంద్రాల్లో చేయవచ్చు.

**ఆధార్ సీడింగ్:** మీ బ్యాంక్ ఖాతాకు ఆధార్ కార్డ్ లింక్ అయి ఉండాలి.

**భూమి రికార్డుల ధ్రువీకరణ :** మీ భూమి వివరాలు పోర్టల్‌లో అప్‌డేట్ అయి ఉండాలి.

**వివరాల తనిఖీ:** P M కిసాన్ అధికారిక పోర్టల్‌లో మీ పేరు, బ్యాంక్ ఖాతా నంబర్, ఇతర వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో ఒకసారి చూసుకోండి. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, పారదర్శకంగా సాగుతున్న ఈ పథకం గురించి ఏవైనా సందేహాలుంటే అధికారిక వెబ్‌సైట్ ``pmkisan.gov.in`` ను సందర్శించవచ్చు. పెరుగుతున్న సాగు ఖర్చుల దృష్ట్యా, కేంద్రం అందించే ఈ రూ.2,000 సాయం రైతులకు గొప్ప ఊరటనిస్తుంది. ఫిబ్రవరి నాటికి నిధులు విడుదలయ్యే సూచనలు కనిపిస్తుండటంతో రైతులు తమ %ఛ్జ%, ఇతర ఫార్మాలిటీలను ముందే పూర్తి చేసుకోవడం ఉత్తమం.

## సోషల్ మీడియా,కొన్ని దినపత్రికలలో


# వైరల్ అవుతున్న విషయం అసత్యం

**మద్యం సేవించి కల్లు తాగి దాడి చేసుకున్నారు**

**వన్టౌన్ సీఐ రెడ్డప్ప**

**టూ టౌన్ సీఐ జయ నాయక్**

**టూ టౌన్ ఎస్ఐ వీరేష్ వెల్లడి**



**ధర్మవరం,జులై14.అక్షర టైమ్స్:-** ఇటీవల కొన్ని దినపత్రికల్లో, సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు అవాస్తవమని తెలుపుతూ, వాస్తవ విషయాలను వన్టౌన్ సీఐ రెడ్డప్ప, టూ టౌన్ సీఐ జయ నాయక్, టూ టౌన్ ఎస్ఐ వీరేష్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వాస్తవ వివరాలను తెలియజేస్తూ జూలై 15 తేదీన కేతిరెడ్డి కాలనీలో గంజాయి మత్తులో కొందరు యువకులు రోడ్డుపై వీరంగం సృష్టించి ఒకరిపై ఒకరి దాడి చేసుకున్నారన్న వార్త అవాస్తవమని వారు స్పష్టం చేశారు. కానీ ఆ ఇందిరమ్మ కాలనీలో రోడ్డు పక్కన ఉన్న సిమెంటు ఇటుకల బట్టి వద్ద హరీష్, సురేష్, శర్మాస్ వలి, మహేష్, మహబూబ్ బాషా అనే వ్యక్తులు మద్యం మత్తులో ఇటుకల బట్టి యజమాని రియావుద్దీన్ తో గొడవపడి దాడి చేసినట్లు ఫిర్యాదు అందడం జరిగిందని తెలిపారు. ఫిర్యాదు మేరకు అప్పటికే కేసు నమోదు చేయడం జరిగిందని, నిందితులను విచారించగా వారు వైన్ షాపులో మద్యం సేవించి, అనంతరం పేదండి కళ్ళు దుకాణంలో కళ్ళు తాగి, మద్యం మత్తులో గొడవకు పాల్పడినట్లు నిందితులు అంగీకరించినట్లు తెలిపారు. ఈ వాస్తవాలు సీసీ కెమెరా ఫుటేజ్ ద్వారా నిర్ధారణ అయింది అని తెలిపారు. అనంతరం డ్రగ్ టెస్ట్ కిట్లతో నిందితులందరికీ పరీక్షలు నిర్వహించగా అందరికీ గంజాయి వినియోగం నెగిటివ్గా వచ్చిందని తెలిపారు. అంతేకాకుండా పట్టణ ప్రజలకు వారు తెలియజేస్తూ ఎక్కడైనా గంజాయి అమ్ముతున్న, వినియోగిస్తున్న ఎడల పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్లు 100 లేదా 112 లేదా 1972 లేదా 6305800429 నెంబర్లకు ఫోన్ చేసి సహకరించాలని తెలిపారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న

# ఎక్స్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గుజిరి కాజా



**గుంతకల్,జూలై14.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి :** గుంతకల్ పట్టణం నందు గల 22వ వార్డు నందు ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎక్స్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గుజిరి కాజా పాల్గొన్నారు అనంతరం గుజిరి కాజా మాట్లాడుతూ గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మరియు గుంతకల్ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆదేశాల మేరకు ఈరోజు 22వ వార్డు లో గల 59 మరియు 60 పోలింగ్ బూత్ లో నందు గల ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం భాగంగా ఈదురు బి ఎల్ ఓ ఎక్స్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గుజరి కాజా ఆధ్వర్యంలో నిర్వహించారు వార్డు ప్రజల్లో నందుగల సూచనలు కొన్ని సెంటర్ ఓటర్లు ఫోరం లు 6/7/8 వార్డులో ని ప్రజలకు ఇవ్వడం జరిగింది వారితోపాటు 22వ వార్డ్ ప్రజలు కు తెలియజేశారు అలాగే ఆర్డీవో, ఎమ్మార్వో, మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలో కూడా పర్యవేక్షించినారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు గుజరికాజా మరియు కొలిమి రామాంజనేయులు, వలి భాష కే రఫీ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి నిత్యవసరాలు అందజేత




**అనంతపురం,జూలై14.అక్షర టైమ్స్:-** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్ నిర్మలమురళి ఆధ్వర్యంలో పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గంగన్న పుల్లమ్మ కూలీ పనులు చేస్తూ జీవనం సాగించేవారు. పది నెలల క్రిందట ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి కిందకు పడి గంగన్న నడవలేని స్థితిలో అనారోగ్యం పాలయ్యాడు. పుల్లమ్మ కూలీ పనులు చేస్తూ జీవనం నడుపుతోంది. వీరి ఆర్థిక ఇబ్బందులను గమనించారు. ట్రస్టు సభ్యులు హరినాథ్ రెడ్డి, శ్రీమతి సౌజన్య పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకారం అందించినట్లు తెలిపారు. మంగళవారం రెండు నెలలకు సరిపడా 40 రకాల నిత్యవసర సరుకులను వారికి అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ అవసరంలోను ఆపదలో ఉన్న పేదలకు వీలున్న ప్రతి ఒక్కరు సహాయం చేయాలన్నారు. గంగన్న, పుల్లమ్మ కుటుంబ పరిస్థితి తీవ్ర ఇబ్బందుల్లో ఉందని అవకాశం ఉన్నవారు వీరికి సహాయం చేయాలని కోరారు. దేవుడు మనకు ఇచ్చిన కొంతలో పేదలకు సహాయం చేసే గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'పొలం పిలుస్తుంది'తో

# రైతులకు భరోసా బీమా పథకాలపై అవగాహన

**రైతులతో ముఖాముఖి నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ**




**ఉరవకొండ, జూలై 14.అక్షర టైమ్స్:-** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ మండలంలోని మోపిడి, ఆమిద్యాల గ్రామాలను మండల వ్యవసాయ అధికారి సందర్శించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ తదితర పథకాల అమలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సూచనలు అందించారు. అలాగే ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో వేరుశెనగ, కంది పంటలను బెట్ట నుంచి రక్షించేందుకు లీటరు నీటికి 2 గ్రాముల యూరియా లేదా 2 గ్రాముల పొటాషియం నైట్రేట్ కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. అదేవిధంగా వాతావరణ బీమా, ఫసల్ బీమా పథకాలలో రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. వాతావరణ బీమా కింద ఎకరాకు పత్తికి రూ.1,140, వేరుశెనగకు రూ.640, బత్తాయికి రూ.3,750, అరటికి రూ.3,000, టమాటకు రూ.1,600, దానిమ్మకు రూ.3,750 ప్రీమియాన్ని అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ (AIC) కు చెల్లించాలని తెలిపారు. ఫసల్ బీమా కింద కంది పంటకు ఎకరాకు రూ.80ను ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్స్ (FGI) కు చెల్లించాలని సూచించారు. బీమా కోసం భూమి పాస్‌బుక్ జిరాక్స్, రైతు ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించాలని, వాతావరణ బీమా దరఖాస్తుల గడువు ఈ నెలాఖరు వరకు పొడిగించబడిందని తెలిపారు. కార్యక్రమంలో ఏఐసీ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.